షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Happy Work Anniversary. 1st Year

Good for Health
Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 12 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


## సరస్వతి శిశు మందిరం జనసేన

# సనాతన ధర్మ సమితి ఆధ్వర్యంలో శంభాజీ మహారాజ్ వర్ధంతి

**చలో పిఠాపురం పోస్టర్ ను ఆవిష్కరించిన కోరుట్ల జనసేన పార్టీ**

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి మార్చి 11:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మంగళవారం శ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల సరస్వతీ శిశు మందిరం విద్యార్థులు శంభాజీ మహారాజు కు నివాళులు అర్పించి, లక్ష్మీ థియేటర్ లో ఛావా సినిమాను వీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ధర్మవీర్ చత్రపతి శంభాజీ మహారాజ్ తను నమ్మిన ధర్మం కోసం ప్రాణాలను అర్పించిన రోజు ధర్మ రక్షణలో శంభాజి మహారాజ్ లాగా ఉండటమే అతనికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని, ఇంతటి ప్రత్యేకమైన రోజు కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గా ఘనంగా నివాళులు అర్పించామని మా ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు శంబాజీ మహారాజ్ యొక్క చావా చిత్రం ను వీక్షింపజేసే అవకాశం రావడం చాలా గర్వంగా ఉందన్నారు .మార్చి14 వ తేదీన జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ సభను పురస్కరించుకుని చలో పిఠాపురం పోస్టర్ ను ఆవిష్కరించారు, కోరుట్ల నుండి 13 వ తేదిన బస్ ఏర్పాటు చేశామని ఈ సభకు రావాలనుకునే జన సైనికులు అభిమానులు ఈ క్రింది నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు, 9010431999, 9030458143,

అలాగే సరస్వతి శిశు మందిర్ స్కూలుకు పూర్వ వైభవం తీసుకొచ్చి విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తిని సనాతన ధర్మాన్ని ప్రతిరోజు వారికి అర్థమయ్యేలా చెబుతూ కార్పోరేట్ స్కూల్ లకు దీటుగా సరస్వతీ శిశు మందిరాన్ని నడిపిస్తూ విద్యార్థినీ విద్యార్థులను దేశభక్తులు గా ధర్మ భక్తులుగా తీర్చిదిద్దుతున్న సరస్వతీ శిశు మందిరం స్కూల్ యాజమాన్యానికి సనాతన ధర్మ పరిషత్ మరియు జనసేన నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియచేయడం జరిగిందని అదే విధంగా స్కూల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన సనాతన ధర్మ పరిషత్ మరియు జన సేన నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ప్రబంధ కారిణి సభ్యులు వనపర్తి చంద్రమోహన్ కొండ బత్తిని అమర్నాథ్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, మరియు పూర్వ విద్యార్థులు యెన్నం కిషోర్,



జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొడ్నాల రామారావు జన సైనికులు సాయికృష్ణ, విజయ్, శశి,సురేష్,ప్రశాంత్, అనిల్, రాజేందర్, భీమరాజు, అభినవ్, సంజీవ్ సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు వడ్లకొండ రాజ గంగారాం,చెట్పల్లి శంకర్, ముదిగొండ రాజేశం, సురేష్,సంపత్, జగదీశ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోమటి శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 11:** హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోమటి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుని వలే పనిచేసి రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి లను గెలిపించుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో కాంగ్రెస్ నాయకులు ముందు వరుసలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక



**షణ్ముఖ వెలుగు శ్రీ రంగాపురం మండల ప్రతినిధి మార్చి 11:** శ్రీ రంగాపూరం మండల గౌడ సంఘం కమిటీ సభ్యులు మంగళవారం రోజు మండల కేంద్రంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు నర్సన్ గౌడ్ తెలిపారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగా మధు మోహన్ గౌడ్, బాల గౌడ్,ప్రధాన కార్యదర్శిగా రామన్ గౌడ్,కోశాధికారిగా మేఘ నాథ్ గౌడ్ తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు శ్రీ రంగాపురం మండల ప్రతినిధి మార్చి 11:** శ్రీ రంగాపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులు మారి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో ప్రధానోపాధ్యాయురాలిగా కీర్తన,జిల్లా విద్యాధికారి గా శ్రీకాంత్,మండల విద్యాధికారి గా నవ్య మరియు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్ రాజు, వసంత పురం రాజు, దామోదర్ బాబు,చిన్నస్వామి ,సమ్రీన్ బేగం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పన్నెండు గంటల్లో దొంగతనం

# కేసును ఛేదించిన జీడిమెట్ల పోలీసులు









**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 11:** జీడిమెట్ల పోలీసులు బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఏసీపీ హనుమంత రావు నేతృత్వంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ బృందం, ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి మద్యానికి బానిసైన ఇద్దరు వ్యక్తులు డబ్బు కోసం ఓ గుడిలో దొంగతనానికి పాల్పడి పోలీసులకు చిక్కారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి, గాంధీనగర్ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిన్న తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గుడి తలుపులు పగలగొట్టి గుడిలో ఉన్న పూజా సామగ్రి, ఆభరణాలను తొలగించారు. ఉదయం గుడి తలుపులు తెరిచి ఉండటం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు పన్నెండు గంటల్లోపు ఇద్దరు నిందితులను గుడిలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి దొంగిలించబడిన ఆభరణాలు, పూజా సామాగ్రి( నాగ పడిగ పంచలోహ విగ్రహాలు హారతి పళ్లెం నీటిధార పాత్ర) స్వాధీనం చేసుకొని ఇద్దరినీ రిమాండ్ కు తరలించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి సురేష్ కుమార్ ఏసిపి హనుమంతరావు డి.ఐ జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ వారి బృందం పాల్గొరు

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన భీమారం యువకులు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 11:** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రానికి చెందిన పస్తం గంగరాజు కు అత్యవసరంగా గుండె ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉందని డాక్టర్లు చెప్పగా కుటుంబీకులు బక్కూరి ఫౌండేషన్ చైర్మెన్ బక్కూరి నరేష్ ను సంప్రదించగా వారి సూచన మేరకు అడువాల రమేశ్, ముద్రకొల నరేష్, కొత్త పెల్లి రాజేందర్ , పస్తం అంజయ్య లు రక్తదానం చేశారు వీరిని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ మరియు కుటుంబ సభ్యులు గ్రామస్థులు యువకులు, అభినందించారు

## ప్రియుడు మోసం చేశాడని విద్యార్థిని ఆత్మహత్య-పోలీసులకు సూసైడ్ నోట్ లభ్యం



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 11:** మేడ్చల్ జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకోవడం లేదని మనస్తాపానికి గురై యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రియాంక అనే 26 ఏళ్ల యువతి ఎంబీఏ చదువుతోంది. ఆమె మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలోని వెన్నెలగడ్డలో ఓ హాస్టల్ లో ఉంటుంది. ఈ క్రమంలో సోమవారం నాడు తాను ఉంటున్న హాస్టల్ లోనే సీలింగ్ ఫ్యానుకు ఉరేసుకుని ప్రియాంక ఆత్మహత్య చేసుకుంది. ఇది గమనించిన హాస్టల్ మేట్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. హాస్టల్ లో పరిశీలించగా పోలీసులకు ప్రియాంక ఆత్మహత్యకు సంబంధించి ఓ సూసైడ్ నోట్ దొరికింది.

**ప్రియాంక ఆత్మహత్యకు కారణం ఇదే..**

ప్రియాంక ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు గుర్తించారు. రవి కుమార్ అనే 28 ఏళ్ల యువకుడిని ప్రియాంక ప్రేమిస్తుంది. గత కొంతకాలం నుంచి వీరు ప్రేమించుకుంటున్నారు. అయితే పెళ్లి ప్రస్తావన వచ్చేసరికి రవికుమార్ ఒప్పుకోవడం లేదు. లవర్ తనను పెళ్లి చేసుకోవడం లేదని మనస్థాపానికి గురైన ప్రియాంక ఈ నిర్ణయం తీసుకున్నట్లు సూసైడ్ నోట్లో పేర్కొంది. యువతి మృతి పై పెట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రవికుమార్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## జర్నలిస్టు చింతకింది కృష్ణకు లక్ష్మీనరసింహచార్యుల ఆశీర్వచనం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కరరావు చేతుల మీదుగా మంగళవారం జర్నలిస్టులకు సన్మానం చేశారు. సన్మానం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు చింతకింది కృష్ణ సన్మానం అందుకున్న అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహచార్యుల ఆశీర్వచనాన్ని పొందారు.

## బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ఎమ్మె బాలకిషన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆలేరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 2001-2002 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. మంగళవారం ఆ బ్యాచ్ కు చెందిన 68 మంది పూర్వ విద్యార్థులు కలిసి ఎమ్మె బాలకిషన్ కుమార్తె ఎమ్మె శ్రీవల్లి పేరిట పోస్టు ఆఫీసులో సుకన్య సమృద్ధి యోజన క్రింద అకౌంట్ లో అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలను జమ చేశారు. ఈ కార్యక్రమంలో పంతం కృష్ణ ఆలేటి అజయ్ కుమార్ కళ్లెం జితేందర్ ఎండీ హకీమ్ బండ్రు సిద్దులు గంజి వెంకటేష్ గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు
బుధవారం 12 మార్చి 2025

## స్వచ్ఛమైన నీటితో దుర్గం

# చెరువు కళకళలాడాలి-బల్దియా కమీషనర్ ఇలంబర్తి



**షణ్ముఖ వెలుగు, శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 11:** శేరిలింగంపల్లి ఐటి జోన్ లో అత్యంత కీలకమైన దుర్గం చెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడే లా తీర్చిదిద్దాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. చెరువులోకి చేరే మురుగునీరు కు పూర్తిగా చెక్ పెట్టి, వర్షపు నీరు వచ్చేలా పూర్తిస్థాయిలో వ్యవస్థను అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,జలమండలి ఎస్ ఎన్డిపి విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు ఎస్ఎన్డిపి ఆధ్వర్యంలో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పురోగతిని ఆయన పరిశీలించారు .అనంతరం బల్దియా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ మురుగు నీటిని దారి మళ్లించే లా పటిష్టమైన డ్రైనేజీల నిర్మాణానికి సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. భవిష్యత్తులోనూ మురుగు నీటి పరిమాణాన్ని తట్టుకునేలా తగినంత మోతాదులో పైపుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు .వర్షపు నీరు స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ ద్వారా చెరువులోకి చేరేలా పటిష్టమైన నాణ్యమైన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. దుర్గం చెరువు లో పరిశుభ్రమైన జలాలు నింపి ఆహ్లాదకరమైన పరిసరాలను నగర ప్రజానీకానికి అందించేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని కమీషనర్ తెలిపారు .పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులను బల్దియా కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు.

## భీమారం మేడి పల్లి మండలాల్లో

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 11:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోని కొండాపూర్ ఈదుల్ లింగంపేట భీమారం,మేడిపల్లి మండల కేంద్రం, కట్లకుంట గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి వీధికి సిసి రోడ్డు నిర్మాణం చేపడతానని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..

**పలు దేవాలయాల సందర్శన**

గోవిందారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు



## ప్రభుత్వ అధికారిని బెదిరించి

# డబ్బులు వసూలు చేసిన రౌడీ షీటర్ ముఠా అరెస్టు






**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 11:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి ఇబ్రహింపట్నం పరిసర ప్రాంతాల్లో గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా, భూమి సెటిల్ మెంట్ దందాలు చేస్తూ, వారి అక్రమాల పై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతూ అమాయక ప్రజలు, వ్యాపారుల ప్రభుత్వ అధికారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న రౌడీ షీటర్ ముఠాను అరెస్టు చేసినట్లు మెట్ పల్లి సిఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు

ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజేశ్వర్‌రావు పేట్ గ్రామానికి చెందిన రెంజర్ల అజయ్, మెట్ పల్లి పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన బత్తుల భరత్, దుబ్బవాడ కు చెందిన జెట్టి లక్ష్మణ్, పరారీలో ఉన్న నిందితుడు ఎన్నం రమేష్ రాజేశ్వర్ రావు పేట్ గ్రామానికి చెందిన వ్యక్తి , నలుగురు ఒక ముఠాగా ఏర్పడి గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా చేస్తూ, సెటిల్‌మెంట్ దందాలు చేస్తూ, అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు. ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించే వారు ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకునే వారు ముఖ్యంగా ఇందులో బత్తుల భరత్ గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతనిపై మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ కలదు మరియు ఇతర కేసుల లో నిందితుడిగా ఉన్నాడు. రెంజర్ల అజయ్ రాజేశ్వర్‌రావు పేట్ అక్రమ మొరం రవాణా చేస్తుండగా, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్ మరియు వర్క్ ఇన్ స్పెక్టర్ లస్మయ్యలు అడ్డుకున్నారు. వెంటనే అజయ్ ఈ విషయాన్ని ఎన్నం రమేష్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా, రమేష్ అక్కడికి వచ్చి డీఈఈ అరుణోదయ్ కుమార్‌ను దూషించాడు. వారి అక్రమ రవాణాను అడ్డుకుంటే డీఈఈ అరుణోదయ్ కుమార్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని రమేష్ బెదిరించడంతో డీఈఈ అరుణోదయ్ కుమార్ భయపడి అక్కడి నుంచి పారిపోయారు.

ఆ తర్వాత బత్తుల భరత్ డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని, చంపుతామని బెదిరించి, కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెట్టి లక్ష్మణ్ కూడా డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, వెంకట్రావుపేట్ గుట్ట వద్దకు వచ్చి మాట్లాడాలని, సమస్య పరిష్కరించుకోవాలని, లేకపోతే చంపుతామని బెదిరించారు. దీంతో భయపడిన డీఈఈ అరుణోదయ్ కుమార్ బత్తుల భరత్‌కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్షా పది వేలు పంపించారు. నలుబై వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్‌కు ఇచ్చారు.ఆ తర్వాత కూడా తరుచు వారు డీఈఈ అరుణోదయ్ కుమార్ కు ఫోన్ చేసి మిగతా లక్ష యాభైవేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకు పాల్పడగా, వారి వేధింపులు తట్టుకోలేక డీఈఈ అరుణోదయ్ కుమార్ గత మంగళవారం రోజున ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం రాత్రి ముగ్గురు నిందితులైన అజయ్, భరత్, లక్ష్మణ్‌లు గండి హనుమాన్ టెంపుల్ సమీపం లో మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహింపట్నం ఎస్సై, ఏ. అనిల్ పట్టుకొని వారి వద్ద నుండి రెండు ఫోన్‌లు మరియు ఎనబై వేల రూపాయల నగదు స్వాధీనం పరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నం రమేష్ ను అతి త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక, మొరం రవాణా, భూముల సెటిల్ మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్టు తెలిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడ తాయని అట్టి నేరస్తుల పై పిడి యాక్టు పెడతామని మెట్ పల్లి సిఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు

## ఇసుక రీచ్ లను ప్రారంభించాలి



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 11:** ఎల్లారెడ్డి పేట మండలంలో బంద్ చేసిన ఇసుక రీచ్ ను తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి పేట మండల భారతీయ జనత పార్టీ నాయకులు స్థానిక తహసీల్దార్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ బి.రామచంద్రం కు వినతి పత్రం అందచేశారు. ఇసుక రీచ్ బంద్ చేయడం వలన మండలంలోని గ్రామాల్లో ఇంటి నిర్మాణ పనులకు, సిసి రోడ్ల నిర్మాణానికి ఇసుక లేక పనులు ఆగిపోయాయని, దీంతో ఇండ్ల నిర్మాణ దారులు,సి సి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్ లు ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఇసుక రీచ్ లను వెంటనే ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మార్వో కు ఇచ్చిన వినతి పత్రం లో బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, టౌన్ అధ్యక్షుడు నంది నరేష్ , బందరం లక్ష్మారెడ్డి, బొమ్మాడి సామి,కిరణ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు ,ప్రసాద్ రెడ్డి వంగల రాజు, రవీందర్ నాయక్ , నవీన్ నాయక్, పిట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మడలేశ్వర స్వామి,సరస్వతి దేవీ లను దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 11:** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ మడేలేశ్వర స్వామి సరస్వతి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ తో నూతనంగా నిర్మించిన ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు దేవాలయ సందర్శనం ,మడేలేశ్వరస్వామి సరస్వతి దేవి లను దర్శించుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తో పాటు బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అన్నపూర్ణ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ ,మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బందారపు లక్ష్మారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్ నాయక్, సీనియర్ నాయకులు పారిపెల్లి సంజీవరెడ్డి, పిట్ల శ్రీశైలం, మండల కార్యదర్శి దాసరి గణేష్, వంగల రాజు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బోమ్మడి స్వామి,బూత్ అధ్యక్షులు పందిళ్ళ మధు, సోషల్ మీడియా కన్వీనర్ శాగ లక్ష్మణ్, రజక కుల సంఘ అధ్యక్షులు పెద్దూరి సాలయ్య , కమిటీ సభ్యులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు భూ పంపిణీ చేయాలి ... సిపిఐ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 11:** అర్హులైన పేదలకు భూమిని పంపిణీ చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టిన అనంతరం తహసిల్దార్ కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 8 లో గల రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారినప్పటికీ పేద ప్రజల బతుకులు మారకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన నిరుపేదలు చాలామంది ఉన్నారని వీరందరికీ ఇండ్ల పట్టాలను అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పున్నబోయిన రవి ప్రజానాట్యమండలి జిల్లా నాయకుడు పోతు ప్రవీణ్ భూ పోరాట కమిటీ నాయకులు మోతే భవాని పార్వతి సంపతి యాట ఉపేందర్ కావిడి మౌనిక వలిగొండ నవీన్ కవిత యాట అనిత సంధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన చల్మెడ





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 11:** జగిత్యాల జిల్లా భీమారం మండలం గోవిందారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా మంగళవారం రోజు ప్రారంభం కాగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి స్థానిక బిఆర్ఎస్ నాయకులు, అర్చకులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు సత్తి రెడ్డి సీనియర్ నాయకులు నెలుట్ల ప్రభాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరవేణి గంగాధర్ సీనియర్ నాయకులు తన్నీరు శ్రీనివాసరావు ఆదిరెడ్డి, మకిలి దాస్,సురేందర్ చీటీ దిలీప్ రావు సతీష్ రాజు కుమార్ సురేష్ రావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణకే తలమానికం... ఎన్డీఎస్ఎల్

- చక్కర కర్మాగారాన్ని నాశనం చేసిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుంది
- ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ మర్చిపోయింది
- కాంగ్రెస్ ప్రభుత్వం పసుపునకు 12 వేలు మద్దతు ధర ఇవ్వాల్సిందే
- చెరుకు రైతుల కోసం ఉద్యమించేది బీజేపీ పార్టీ మాత్రమే
- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని
- మెట్ పల్లిలో చెరుకు రైతులకు మద్దతుగా బీజేపీ మహాధర్నా






**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 11:** తెలంగాణకే తలమానికం ఎన్డీఎస్ఎల్ కర్మాగారాలు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. మంగళవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన పిలుపు మేరకు మెట్ పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు, రైతు సంఘం ప్రతినిధులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంటపాటు రహదారిపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై మాట్లాడుతూ ..
1947లోనే బోధన్ లో ఎన్డీఎస్ఎల్ కర్మాగారం ప్రారంభమైందన్నారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించి మూసివేసారన్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. కర్మాగారాలను అర్థాంతరంగా మూసివేయడంతో చెరుకు రైతులకు ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాగా 2013లోనే బీజేపీ ఆధ్వర్యంలో ముత్యం పేట చక్కర కర్మాగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లిలో రైతులతో కలిసి పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కర్మాగారం మూత పడడంతో చెరుకు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో, మరొకటి జక్రాన్ పల్లిలో మంజూరు చేయించామని, కానీ అక్కడి బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా తాత్కాలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని అన్నారు. జక్రాన్ పల్లిలో కాకుండా బోధన్ ఎమ్మెల్యే అవగాహన లేమితో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ భూమిని కేటాయించారని, ఈ నిర్లక్ష్యానికి కారణంగా కేంద్ర ప్రభుత్వం తాత్కలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం నిలిపివేసిందన్నారు. గత ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు తాత్కాలికంగా ఆగిపోవడంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చక్కర కర్మాగారాన్ని తెరిపించాలని, కర్మాగారానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఆది నుంచి రైతుల సంక్షేమానికి బీజేపీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఆయన కృషి మేరకు పసుపు బోర్డును సాధించుకున్నామని, పసుపు రైతుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, ధర్నా కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా – సుఖేందర్ గౌడ్, నరేష్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ నాయకులు, రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పంచిరి విజయ్, రాజ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బింగి వెంకటేష్, దొనికెల నవీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల గౌతమ్, జక్కుల జగదీష్, సదాశివ్, మహేష్, బొమ్మెల శంకర్, జుంగల ఆనంద్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, సుంచు రణధీర్, రాజారెడ్డి, కొయ్యల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, చెట్లపల్లి సాగర్, కలాల సాయి చందు, ఇట్యాల నవీన్, కుడుకల రఘు, కలిగోట శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2029 కోసం ప్రణాళిక...

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు.2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోడీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది

# ఉపాధి హామీ సొమ్ము కేంద్రానిది - రాష్ట్ర ప్రభుత్వానిది





అభివృద్ధి పనుల పేరిట, ఆరు గ్యారెంటీ లు 420 హామీలు, బూటకపు మాటలతో కాంగ్రెస్ నేటికీ ప్రజలను మోసం చేస్తుంది..

గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుంది

కేంద్ర ప్రభుత్వ ఈజీఎస్ పనులే నేడు గ్రామాల అభివృద్ధికి పెద్ద దిక్కుగా మారాయి

గ్రామ అంతర్గత రహదారులు ఈజీఎస్ నిధులతో జరుగుతుంటే, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామాల లింకు రోడ్ల అభివృద్ధి జరుగుతుంది

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 11**: కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని , గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు.
మంగళవారం రోజున వీణ వంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు పనులను గంగా డి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను , ముఖ్యంగా గ్రామ పంచాయతీలను ఉత్సవ విగ్రహంగా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామ పంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే నని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని , గ్రామ పాలనా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యం గా మారాయన్నారు. ఉపాధి హామీ పనులు తోనే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు , వీధి దీపాలు , మరుగుదొడ్లు , డంపు యార్డు పల్లె ప్రకృతి వనాలు , స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరు గ్యారెంటీ లతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు , ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి గా చిత్రీకరించు కుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలని అన్నారు. గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామా లను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను , మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణ వంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు ఆదిరెడ్డి పెద్ది మల్లారెడ్డి గొడుగు వినోద్ శ్రీనివాస్ యాదవ్ దాసరి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ కొండల్ రెడ్డి ముత్యాల రవీందర్ తిరుమల్ మారం తిరుపతి రెడ్డి హరీష్ ఉట్ల కుమార్ మహంకాళి శ్రీనివాస్ పోలువదలు బూతు అధ్యక్షులు కర్రె నాని మోటం శ్రీనివాస్ పూదరి అనిల్ కర్ర రమణారెడ్డి కొలి పాక శ్రీనివాస్ గూడపు శివ ప్రశాంత్ రాజు పాల్గొన్నారు

# పద్మశాలీలకు సీఎం రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి







పద్మశాలి సంఘం నేతల డిమాండ్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 11:** ఇటీవల హైదరాబాదులో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలను అవమానపరిచే విధంగా చేనేత మగ్గం పై కాళ్ళకు షూ వేస్కుకొని కూర్చోవడం పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశాయని మంగళవారం రోజున పద్మశాలి రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద చేనేత మగ్గం ను పసుపు నీళ్లతో శుద్ధిచేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిచర్ల రాజు మాట్లాడుతూ పద్మశాలిల మనోభావాలను దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డి తమ కులస్థులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
అలాగే పద్మశాలి చేనేతలకు రైతు భీమా తరహాలో చేనేత భీమా సౌకర్యం కల్పించి, సిఎం ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు అయ్యే విధంగా జీఓ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం, ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేళ్ల చంద్రశేఖర్ ఎలిగేటి శ్రీనివాస్, దుబాల శ్రీనివాస్, గుంజేంటి శివకుమార్, ఘర్దస్ సతీష్, రాష్ట్ర నాయకుడు అడిచెర్ల శ్రీనివాస్, మాసం గణేష్, ఏలిగేటి శ్రీనివాస్ కమలాకర్ మామడాల ప్రభాకర్ సొల్లేటి శుభాష్ దుస సుధాకర్ కొండ రాజు రాజేశం చామనపల్లి పద్మశాలి సంఘం కార్యదర్శి దుడం శ్రీనివాస్, పద్మశాలి నాయకులు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఎర్రమట్టి తవ్వకాలు

**వరంగల్ :** ఊరికి చెరువులు ఎంతో ఉపయోగకరమని భావించిన పెద్దల ఆశయాలకు భంగం కలిగించే రీతిలో చెరువులలోని మట్టి, ఎర్రమట్టి, మొరం దందా కొనసాగుతోంది. చెరువులలో మట్టి పూడిక తీయడానికి జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతులు తీసుకొని, మార్గదర్శకాల మేరకు మాత్రమే మట్టి తవ్వకాలు చేపట్టాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని స్థానికంగా ఉన్న సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పల్లె ప్రజానీకానికి తీరని శాపంగా మారుతుంది.సమాజానికి విఘాతం కలిగించే సందర్భం ఏదైనప్పటికీ, కట్టడి చేయాల్సిన పోలీస్ యంత్రాంగం, పంచాయతీరాజ్ శాఖలు కల్లుండి కబోది లాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో నిత్యం మట్టి, ఎర్ర, మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నిరాటకంగా సాగుతుంది.తాజాగా మండలంలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ కి చెందిన ఎర్ర చెరువులో మట్టి, ఎర్రమట్టి, మొరం తవ్వకాలను చేపడుతున్నారు. మండలంలోని ధన్వాడ జాధరావు పేట రోడ్డు పనులు చేస్తున్న పీడీఆర్ సంస్థ ఈ చెరువు నుండి మట్టి తరలిస్తోంది. ఉదయం సాయం సంధ్య వేళలో గత నెల రోజుల నుండి ఇష్టారీతిన మట్టి తరలింపు జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఇరు ప్రక్కల సైడ్ బర్మలను ఏర్పాటు చేయడానికి మట్టి అవసరం ఏర్పడుతుండగా, సదరు కాంట్రాక్టర్లు అందుబాటులో గల అడవుల్లో లేదా చెరువుల్లో మట్టిని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల్లోని మట్టిని తవ్వడానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి.చెరువు పరిస్థితుల నేపథ్యంలో పూడిక మట్టి లాగా తీయడానికి మాత్రమే అవకాశాలు ఉండగా, అందుకు విరుద్ధంగా జెసిబి ప్రోక్లైన్ల ద్వారా గోతుల మాదిరిగా తవ్వుతూ, భారీ టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు జరుగుతోంది. చెరువులో మట్టి తీయడానికి మూడు నాలుగు ఫీట్ల లోతుతో సమాంతరంగా మట్టి తవ్వకాలు చేపట్టాలని మార్గదర్శకాలు పేర్కొంటుండగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన పంచాయతీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పత్తా లేకుండా పోవడంతో మొరం దందా నిర్వాహకులకు ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతోంది.కాంట్రాక్టర్లు మట్టి తవ్వకాలు చేపడితే ప్రభుత్వానికి రాయల్టీ రూపేనా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టనట్లుగా అడ్డు అదుపు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు కాంట్రాక్టర్లు సైతం మట్టి తరలింపు యదేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజా అవసరాలకు భిన్నంగా కొనసాగుతున్న కార్యకలాపాలను అదుపు చేయాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తూ మిన్నుకుండి పోతుందా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.చెరువులలో పెద్దపెద్ద గోతులు ఏర్పడడం వల్ల



వర్షాకాలంలోని నీరు గుంతలలో నిలువ ఉండి, చెరువు కింది ఆయకట్టుకు ప్రయోజనం లేకుండా పోతుందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము మత్తడి ద్వారా నీటి సరఫరా కావాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చెరువులలో ఏర్పడిన నూతుల మాదిరిగా తలపిస్తున్న గోతుల వల్ల రాబోయే రోజుల్లో నీటి నిల్వలు ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.నీటి గుంతలలో పడి చిన్నారులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన జాలర్లు, పశు వులు ప్రమాదాలు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత శాఖలు చెరువులలో మట్టి, ఎర్ర మట్టి, మొరం దందాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.